క్లుప్తంగా

ఉన్నచోటనే స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

తాడేపల్లిరూరల్: ఉన్నచోటనే స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి స్థానికంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు కోరారు. సోమవారం తాడేపల్లి సుందరయ్యనగర్, కృష్ణవేణి నగర్ వాసులు 21,22,23 వార్డుల సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ అడ్మిన్లకు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.వెంకటరావు, కె.గడ్డన్న, పీఎస్ఎం నాయకులు జగన్, పట్టణ నాయకులు కొట్టే కరుణాకరరావు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, గాదె సుబ్బారెడ్డి, పి.గిరిజ, సోలా ముత్యాలరావు, దొంతిరెడ్డి విజయ, యనమాల బర్నబాస్, మోదుగుల శ్రీనివాసరెడ్డి, కె.ఉషారాణి, బి.నాగేశ్వరి, బొబ్బిలి రామారావు, బి.నాగేశ్వరి, నారిన నాగేశ్వరరావు, సుధ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఫిరంగిపురం: పేద విద్యార్థులను ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంతలో ఆదుకోవాలని సదావర్తి అన్నదాన సత్రం ట్రస్ట్ ఫౌండర్ జి.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని నుదురుపాడు గ్రామంలోని సదావర్తి అన్నదాన సత్రంలో సోమవారం మేడికొండూరు, యడ్లపాడు, ఫిరంగిపురం మండలాల పాఠశాలల ఉపాధ్యాయులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ చైర్మన్ జి.ఉషారాణి, ఉపాధ్యాయుడు భాస్కర్ పాల్గొన్నారు.

పోరుకేక పాదయాత్రకు సంఘీభావం

తాడేపల్లిరూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వహిస్తున్న పోరుకేక మహా పాదయాత్రకు సోమవారం సీపీఎం తాడేపల్లి మండల కమిటీ సంఘీభావం తెలిపింది. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు పరిహారం అందించి, పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు అమ్మిశెట్టి రంగరావు, పల్లె కృష్ణ, ఎ.రామారావు, ఎం.పాములు, పి.సుబ్బారావు, కె. సావిత్రి, ఎస్.రవికిషోర్, హనుమంతరావు, జి.శంకరరావు, బి.ఏలియా పాల్గొన్నారు.

గేదెలు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

తాడికొండ: గేదెలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తుళ్లూరు ఎస్ఐ వి.సోమేశ్వరరావు సోమవారం తెలిపారు. మండలం వెంకటపాలెంలోని పెదలంకలో నివాసం ఉండే సరిగిల సాంబయ్యకు చెందిన 4 గేదెలు కనిపించకుండా పోయినట్లు ఈనెల 18వ తేదీన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామానికి చెందిన జంగ్రాసుపల్లి సాగర్ బాబు దొంగిలించినట్లు గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ వివరించారు.

వైభవంగా షంషుద్దీన్‌బాబా ఔలియా ఉరుసు



ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు, అమీనాబాద్ గ్రామాల శివారులోని మల్కా చెరువు వద్ద ఉన్న హజరత్ షేక్ షంషుద్దీన్ బాబా ఔలియాదర్గా 77వ ఉరుసు ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి దర్గా వద్ద ప్రార్థనలు నిర్వహించి గుర్రంపై గంధం ఉంచి తీన్‌మార్, పకీర్ మేళాలతో రెండు గ్రామాల్లో ఊరేగించారు. సోమవారం ఉదయం పకీర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దీపారాధనలు చేశారు. అనంతరం సాయంత్రం దర్గాను విశేషంగా అలంకరించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాలను దర్గా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు జమ

మంగళగిరి: సీఆర్‌డీఏ నుంచి ఎంటీఎంసీలో విలీనమైన కార్మికులకు మూడుల నెలల పెండింగ్ జీతాలను సోమవారం కార్మికుల ఖాతాలకు జమ చేసిన ఎంటీఎంసీ కమిషనర్ యు.శారదాదేవికి సీఐటీయూ నాయకులు ఎం.రవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాచూరి వేణు ధన్యవాదాలు తెలిపారు. సీఆర్‌డీఏ నుంచి ఎంటీఎంసీలోకి విలీనమైన ఉండవల్లి, పెనుమాక, యర్రబాలెం, నవులూరు, బేతపూడి, నిడమర్రు గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు మార్చి నెల నుంచి జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. జీతాలు విడుదల చేయాలని పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు వివరించారు. స్పందించిన కమిషనర్ జీతాల విడుదలకు చర్యలు తీసుకున్నారు.

రేపు హుండీల లెక్కింపు

పాత గుంటూరు: దేవదాయ శాఖ పరిధిలోని కొత్తపేటలోని శ్రీ జగన్నాథస్వామి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, లాలాపేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాల హుండీల లెక్కింపు ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు సహాయ కమిషనర్ డి. శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారుల సమక్షంలో మధ్యాహ్నం 12 గంటలకు లెక్కింపు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)



చేనేత బజారు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు

మంగళగిరి: నగరాన్ని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) పేర్కొన్నారు. సోమవారం ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి నగరంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత నగరంలో కోటి రూపాయల వ్యయంతో తుది దశకు చేరుకున్న నగర కమ్యూనిటీ హాల్, రజక కమ్యూనిటీ హాల్, చేనేత మగ్గం షెడ్ల నిర్మాణం, పాత బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న చేనేత బజారు నిర్మాణ పనులు పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న చిన్న కులాల సంక్షేమం కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. తుది దశకు చేరుకున్న నగర, రజక కమ్యూనిటీ హాల్స్‌ను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. యాదవ, క్రిస్టియన్, మైనార్టీలకు, ఎరుకల, యానాదుల కులాల వారి సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరుగుతుందని, ఇప్పటికే స్థల పరిశీలన కూడా పూర్తయిందన్నారు. మిగిలిన చిన్న చిన్న కులాలు నాయీ బ్రాహ్మణులు, బోయ కులాల వారికి కూడా వీలైనంత త్వరలోనే కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు ప్రకటించారు.

జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం..

మంగళగిరి వేదికగా భవిష్యత్‌లో జాతీయ స్థాయి, ఈత, స్కేటింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించుకునేందుకు అధునాతన స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ రింక్‌లతో పాటు పవర్ లిఫ్టింగ్ స్టేడియాలను నిర్మించినట్లు ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ రింక్, పవర్ లిఫ్టింగ్ స్టేడియం నిర్మాణాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంటీఎంసీ పరిధిలోని రక్షిత తాగునీటి పథకం ఆవరణలో దివంగత షంషేర్ మహబూబ్ ఖాన్ పేరుతో స్విమ్మింగ్ ఫూల్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు. పెద్దలతో పాటు పిల్లలకు బేబీ స్విమ్మింగ్ ఫూల్ నిర్మించినట్లు తెలిపారు. ఈత శిక్షణకు కోచ్‌లను నియమిస్తామన్నారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి దివంగత గుమ్మడి పుల్లేశ్వరరావు పేరుతో పవర్ లిఫ్టింగ్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో..

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సోమవారం పరిశీలించారు. అనంతరం ప్రాతూరు రోడ్ అండర్ పాస్ వద్ద ముఖద్వారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు(బుల్లబ్బాయి) వడ్డేశ్వరం పార్టీ కన్వీనర్ గొడవర్తి శ్రీను, డీఈ కృష్ణారెడ్డి, సెక్రటరీ ఎం.ఎల్.వి.ప్రసాద్‌ాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌కు అవార్డుల పంట

తాడేపల్లిరూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు 6 అవార్డులు, 12 సర్టిఫికెట్లు, ఆంధ్ర రీజినల్‌లో గ్రామ వికాస్ ప్రాజెక్ట్‌లో మొదటి స్థానం సాధించడం సంతోషంగా ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షుడు మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వల్ప కాలంలోనే ఇన్ని అవార్డులు దక్కించుకోవడం తమ క్లబ్ సభ్యుల కృషి ఫలితమేనని అన్నారు. ఏడాది కాలంలో 42 ప్రాజెక్టులు పూర్తి చేసి తద్వారా 10 వేల మంది లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, సభ్యులు పరుచూరి కిరణ్, ఉండేల చంద్ర ఓబులా రెడ్డి, రెడ్డి బత్తుల సుకుమార్ రెడ్డి, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరికి అవార్డులు

మంగళగిరి: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి గడచిన ఏడాదికాలంలో చేసిన సేవా కార్యక్రమాలకు గానూ 20 అవార్డులు దక్కాయి. గుంటూరు నగరంలోని శ్రీ కన్వెన్షన్‌లో సోమవారం అవార్డ్స్ నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షుడు త్రిపురమల్లు సతీష్‌బాబు అవార్డులు అందుకున్నారు. ఆంధ్ర రీజియన్‌లో బెస్ట్ క్లబ్‌గా గుర్తింపు లభించింది. కార్యక్రమంలో క్లబ్ ట్రైనర్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, కోశాధికారి గాజుల శ్రీనివాసరావు, క్లబ్ సెక్రటరీ అందె మురళి, సభ్యులు అందె పురుషోత్తం, కాపరౌతు సుందరయ్య, నూతలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వరం 'అమ్మఒడి'

ఆర్జేడీ సుబ్బారావు



రావెల సదస్సులో మాట్లాడుతున్న ఆర్జేడీ సుబ్బారావు

రావెల(తాడికొండ): అమ్మఒడి పథకం పేద విద్యార్థులకు వరం అని ఆర్జేడీ సుబ్బారావు అన్నారు. అమ్మ ఒడి పథకం 4వ వార్షిక నగదు బదిలీ సందర్భంగా తుళ్లూరు మండలం రావెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అందరికీ వినిపించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిపుచ్చుకొని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల్ని చదివించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వివిధ పథకాలు ఏర్పాటు చేసిందని, వాటిలో అమ్మ ఒడి, గోరుముద్ద, నాడు- నేడు, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యాకానుక కిట్‌లు ఇంకా అనేక రకాల పథకాలు బడుగు బలహీన వర్గాల విద్య వికాశానికి ఎంతగానో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఉప విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచి విద్యార్థులకు మంచి మార్కులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగమణి పాల్గొన్నారు.

యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ

తాడికొండ: గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో తుళ్లూరులో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద 40-60 రోజులు ఉచితంగా శిక్షణ, ఉపాధి అందించే ప్రక్రియలో భాగంగా తుళ్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి ఆ పైన చదివిన వారికి సర్వేయర్ ఎయిడ్ కోర్సు, 8వ తరగతి ఆ పైన చదివిన వారికి అసోసియేట్ ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ అందించి ఏపీఎస్ఎస్‌డీసీ- ఎన్ఎస్‌డీసీ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందన్నారు. కనుక అర్హత ఉండి 15-45 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఫొటోలతో 9505719172, 9848255009 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పూర్వ విద్యార్థుల సంఘ సేవలు అభినందనీయం



విద్యార్థినికి ఉపకార వేతనాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ పద్మావతి

గుంటూరు ఎడ్యుకేషన్: పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం అభినందనీయమని 24వ డివిజన్ కార్పొరేటర్ అడకా పద్మావతి పేర్కొన్నారు. ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో సోమవారం పూర్వ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆరో తరగతి నుంచి టెన్త్ వరకు చదువుతున్న విద్యార్థుల్లో 74 మందికి రూ.1.32 లక్షలతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికల్ని బహూకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మావతి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం మంచి పరిణామమని అన్నారు. 2017 నుంచి ఏటా ప్రతిభ కబపరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచుకునేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నఫీసా, హెచ్ఎం పి. శ్రీనివాసరావు, విశ్రాంత హెచ్ఎం మోహన్‌రావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, కార్యదర్శి బాషా, శైలజ, మంజుషా, కోటేశ్వరరావు, ఆళ్ల వీరభద్రరావు, శీలం శ్రీనివాసరావు, చెవుల శ్రీనివాసరావు, జగదీష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ర్యాంప్ వాక్



వాక్‌లో చేస్తున్న మహిళలు

పాత గుంటూరు: విద్యానగర్‌లోని హోటల్‌లో మేకప్ లేబరేటరీ అకాడమీ, ముకేష్ బ్యూటీ వరల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జాతీయ బ్యూటీషియన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళల ర్యాంప్ వాక్ ఆకట్టుకుంది. మేకప్ ఆర్టిస్ట్ వేణు శ్రీరెడ్డి కాస్మెటిక్స్, మేకప్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వాక్‌లో ప్రతిభ చూపిన యువతులకు ప్రశంసాపత్రాల్ని అందించారు. కార్యక్రమంలో బ్యూటీ వరల్డ్ డైరెక్టర్ ముకేష్, బ్యూటీషియన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడికొండ: విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు. అత్యవసర మరమ్మతుల కారణంగా ఉదయం 8.30- 10 గంటల వరకు కరెంట్ ఉండదని చెప్పారు. కావున తాడికొండ, పొన్నెకల్లు, గరికపాడు, బండారుపల్లి, దామరపల్లి గ్రామాల ప్రజలు అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

వ్యక్తి హత్య కేసులో నిందితుల అరెస్ట్

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచర్ల గ్రామ శివారులో ఈ నెల 13వతేదీ చోటుచేసుకున్న హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ కె.వాసు సోమవావరం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి వడ్డవల్లి, శాలివాహననగర్‌కు చెందిన మందా సైదేశ్వరరావు(33) డ్రైవర్‌గా జీవనం సాగిస్తుంటాడు. సైదేశ్వరరావు సమీప బంధువులు అయిన నలుగురు కలిసి ముందస్తు పథకం ప్రకారం నిందితుల వద్ద ఉన్న వేటకొడవళ్లతో హత్యచేసినట్లు తెలిపారు. హత్య చేసిన వారిలో గుంటూరు తురకపాలెం రోడ్డులోని భాగ్యనగర్ కాలనీకి చెందిన మేమ సుధాకర్, స్తంభాలగరువుకు చెందిన పఠాన్ సుభాని, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం ఉప్పరపాలేనికి చెందిన జూటూరు వెంకటరావులను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. అదే విధంగా గుంటూరు శ్రీకృష్ణదేవరాయ నగర్ రైలుకట్టకు చెందిన ఏసుబాబు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మేడికొండూరు మండలం పేరేచర్ల శివారులో ఉన్న జగనన్న ప్లాట్లవద్దకు ఆటోబాడిగ ఉందని సైదేశ్వరరావును నమ్మబలికి తీసుకొచ్చి నిందితులు హత్యచేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని సీఐ తెలిపారు. హత్య చేసిన నలుగురిలో ముగ్గురిని అదుపులోనికి తీసుకోగా మరొకరు పరారీలో ఉన్నట్లు వివరించారు.

మొబైల్ షాపులో చోరీ

గుంటూరు ఈస్ట్: మొబైల్ షాపులో చోరీపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. బ్రాడీపేట 4/7లోని మొబైల్ షాపులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పైకప్పుకు రంధ్రం చేసి లోపులకు ప్రవేశించి, రూ. 30వేలు చోరీ చేశారు. షాపు యజమాని కట్టా వీరాంజనేయులు ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో బైక్ చోరీ

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ కార్యాలయంలో పట్టపగలే బైక్ దొంగతనం కలకలం రేగింది. వివిధ పనుల నిమిత్తం నిత్యం కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చే వందలాది మంది ప్రజలతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ చోరీ అవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. నగరానికి చెందిన కట్టా నవీన్‌కుమార్ పట్టణ ప్రణాళిక విభాగంలో పని నిమిత్తం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చారు. యూనియన్ బ్యాంకు దగ్గరలో బైక్ పార్క్ చేసి లోపలకు వెళ్లారు. ఐదు నిమిషాల్లో తిరిగి వచ్చేసరికి పార్క్ చేసిన పల్సర్ బైక్ మాయమైంది. బ్యాంక్ సీసీ కెమెరాలు కూడా బైక్ తీసుకువెళ్లిన వ్యక్తిని కవర్ చేయలేక పోయాయి. గతంలోనూ కార్పొరేషన్ కార్యాలయంలో బైక్ చోరీలు జరిగాయని, ఉన్నతాధికారులు దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు, నగర ప్రజలు కోరుతున్నారు.

నలుగురు వ్యాపారులపై కేసులు

నెహ్రూనగర్: ఎమ్మార్పీ కంటే అధికంగా వస్తువుల్ని విక్రయిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ సునీల్ రాజు తెలిపారు. ఆయన సోమవారం జీజీహెచ్ ఎదురుగా ఉన్న పలు దుకాణాల్లో వస్తువుల్ని తనిఖీ చేశారు. అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్న నలుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.

వృద్ధుడి మృతిపై కేసు నమోదు



గుంటూరు ఈస్ట్: వృద్ధుడు మృతి చెందిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటకు చెందిన మహేష్ (65) ఒంటరిగా నివసిస్తూ, అరండల్‌పేట 6వ లైనులోని ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. సోమవారం విధుల్లో ఉన్న సమయంలో కుర్చీలోనే కూర్చొని మృతి చెందాడు. బంధువులు ఎవరన్నది వివరాలు తెలియలేదు. మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించారు. ఫొటోలోని వ్యక్తిని గుర్తించిన వారు 8688831332కు సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వైఎస్సార్ సీపీ నాయకుడు కత్తెర సురేష్‌కుమార్



మాట్లాడుతున్న తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

మేడికొండూరు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ చెప్పారు. మండలం సిరిపురం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో పథకాలకు దూరంగా ఉన్న వారికి లబ్ధి చేకూర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న ఆలోచన చేసినట్లు చెప్పారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమాన్ని పొందని వారు వారి వివరాలు సేకరించి వారికందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న, వైస్ ఎంపీపీ రాజశేఖరరెడ్డి, సర్పంచి కుంభా త్రివేణి, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, మహిళా అధ్యక్షురాలు కాసు విజయమ్మ, ఎంపీడీఓ కె.ప్రభాకరరావు, తహసీల్దార్ శ్రీనివాసర శర్మ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

సెబ్ అదనపు ఎస్పీ మహేష్



అవగాహన కల్పిస్తున్న సెబ్ అదనపు ఎస్పీ మహేష్, డీన్ డాక్టర్ హనుమంతరావు

తాడేపల్లిరూరల్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించేందుకు పలు యూనివర్సిటీలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని సెబ గుంటూరు అదనపు ఎస్పీ డి.ఎస్.మహేష్ అన్నారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో డ్రగ్స్ వినియోగించడం వలన జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌ను ఎవరు వినియోగించినా, అమ్మినా వారి సమాచారాన్ని మాకు అందించాలని సూచించారు. డ్రగ్స్ అమ్మే వారి సమాచారాన్ని తెలియజేసిన వారికి బహుమతులు కూడా అందజేస్తామని ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి మన ప్రాంతానికి వస్తున్న డ్రగ్స్‌ను నివారించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మాతోపాటు కళాశాలల యాజమాన్యాలు కూడా బాధ్యత తీసుకుని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచి పౌరులను అందించాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, డీన్ సలహాదారులు డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, శ్రీధర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మారయ్యబాబు, శేషగిరిరావు, ఆంథోని, ఎస్ఐలు మల్లికార్జునరావు, కోటారెడ్డి, వినోద్, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, హాబీ క్లబ్ ఇన్‌చార్జి సుభాకర్ రాజు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

మేడికొండూరు: మండల పరిధిలోని విశదల అడ్డరోడ్డులోని ఎన్నార్ై ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మేడికొండూరు సీఐ కె.వాసు పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడడం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆ వ్యసనం నుండి బయటపడడం చాలా కష్టమన్నారు. మాదక ద్రవ్యాల కేసులో పట్టుబడితే 11 సంవత్సరాలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ డిపార్టుమెంట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి పల్లవి, కళాశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాస్, ఏఓ సీతారామయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అన్నారు. వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కుంచనపల్లి, కొలనుకొండ, మెల్లెంపూడి గ్రామాల నుంచి మూడు కిలోమీటర్ల మేర ప్రయాణించి పాఠశాలకు వస్తున్న 9,10 తరగతి చదువుతున్న 59 మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి రూ.3.5 లక్షలు ఖర్చు చేసి సైకిళ్లు అందించడం అభినందనీయమని అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో 59 మంది బాలికలకు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఉదయ నాగలక్ష్మి జిల్లా వ్యాప్తంగా రెండ ర్యాంకు సాధించడం గర్వకారమణమని, ఆ విద్యార్థిని స్ఫూర్తితో విద్యార్థులు పరీక్షలో విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఒక్కో సైకిల్ విలువ 6000 రూపాయలు ఉంటుదని, రూ.3,54,000 వ్యయంతో అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లి తహసీల్దార్ నాగిరెడ్డి, సీఐ శేషగిరిరావు, కార్పొరేషన్ డీఈ కృష్ణారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, సభ్యులు పరుచూరి కిరణ్, చంద్ర ఓబులా రెడ్డి, ఉండేల సుకుమార రెడ్డి రెడ్డి బత్తుల కళ్లం రాజు రాజశేఖర్ రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఉపాధి లేకుండా చేసిన ఘనత చంద్రబాబుదే

- వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- నెక్కల్లులో గడప గడపకు మన ప్రభుత్వం



నెక్కల్లులో పథకాలపై అవగాహన కల్పిస్తున్న కత్తెర సురేష్ కుమార్

నెక్కల్లు(తాడికొండ): అమరావతి రాజధాని పేరుతో పేదలకు ఉపాధి లేకుండా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని వైఎస్సార్ సీపీ అదనపు సమన్వకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తుళ్లూరు మండలం నెక్కల్లులో సోమవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నూరుశాతం హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం అందుతున్న తీరుపై సమీక్షించి చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం దేశంలో వైఎస్సార్ సీపీదేనని అన్నారు. ప్రజలకు మరింత సేవలు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో బాబుతో కలసి ఎంతమంది బాబులు కుమ్మక్కయినా ప్రజలు నమ్మి మోసపోయేందుకు సిద్ధంగా లేరని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు గుమ్మా శ్రీనివాసరావు, బీసీ సెల్ నాయకులు గుమ్మా పూర్ణచంద్రరావు, నాయకులు పూజల నాగేంద్ర బాబు, కల్లం సుబ్బారావు, ఎస్సీ సెల్ నాయకులు కొప్పుల శేషగిరిరావు, బెజ్జం రాంబాబు, ఆరేపల్లి జోజి, బండ్ల శ్రీకాంత్, పోలు రమేష్, తుమ్మూరు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

జూలై ఒకటి నుంచి గ్రామ సభలు

తాడికొండ: తుళ్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జూలై ఒకటి నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఈఓపీఆర్డీ నాగానంద్ సోమవారం తెలిపారు. జీఓ నంబర్ 791 జీఏడీ ప్రకారం సూచిక ప్రకారం గ్రామ సభలు నిర్వహణ జరగనుందన్నారు.